భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL
26, అక్టోబర్ 2025, ఆదివారం
భారత్ సమాచార్

ఫిట్‌నెస్ మంత్ర.. మిల్కీ బ్యూటీ పిక్స్ వైరల్

భారత్ సమాచార్, వెబ్‌డెస్క్: మిల్కీ బ్యూటీగా తనకంటూ భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది తమన్నా. శ్రీ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి హ్యాపీడేస్ మూవీతో లైమ్ లైట్లోకి వచ్చింది. తన అందం, నటనతో కుర్రకారును ఉర్రూతలూగించిన ఈ బ్యూటీ.. టాలీవుడ్ స్టార్ హీరోలందరితో నటించి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు 18 సంవత్సరాలకు పైగానే అవుతున్నప్పటికీ స్టార్ స్టేటస్ నన్ను అందుకుంటూ బిజీగా సాగుతోంది.

మూడు పదుల వయసు దాటినా తన ఫిట్‌నెస్‌తో అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. ఈ బ్యూటీ ఫిట్‌నెస్ కోసం ప్రతిరోజూ జిమ్‌కు వెళ్లడమే కాకుండా కార్డియో వ్యాయామం కూడా చేస్తుంటుంది. జిమ్‌కి వెళ్లలేని రోజుల్లో యోగా చేయడం లేదా ఈతకు వెళ్లడం లాంటివి చేస్తుంటుంది. ప్రస్తుతం సినిమాల షూటింగ్ నుంచి కాస్త విరామం దొరకడంతో.. విశ్రాంతి కోసం స్పెయిన్ వెళ్లింది. అక్కడ కూడా జిమ్ మానుకోలేదు. ప్రస్తుతం బ్యూటీ జిమ్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

మరిన్ని కథనాలు:

> ముంబైలో ఇటలీ సెట్..

© 2025 Bharath Samachar